పేద ప్రజల సమస్యలు
పరిష్కరించాలి

బాలాపూర్ తహసీల్దార్ ఇంద్రాదేవికి వినతిపత్రం అందజేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

బడంగ్‌పేట, నవంబర్ 22: బాలాపూర్ మండల పరిధిలో ఉన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కో-కన్వీనర్ వై రాము మదారి మైపాల్‌లు కోరారు. శుక్రవారం బాలాపూర్ తహసీల్దార్ ఇంద్రాదేవికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... పేద ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి వారికి సహకారం అందించాలన్నారు. ప్రధాన సమస్యలను పట్టించుకోకుండా ఉచిత హామీలు ఇస్తున్నారన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలన్నారు. నాణ్యమైన విద్యను అందించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండే విధంగా సౌకర్యాలు కల్పించాలన్నారు. అర్హులైన వారందరికి సొంత ఇల్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఉన్నారు.

రేపు రెడ్ల కార్తీక
వనభోజనాలు

మన్సూరాబాద్, నవంబర్ 22: రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం రెడ్ల కార్తీక వనభోజనాలను నిర్వహిస్తున్నట్లు రెడ్డి జాగృతి వ్యవస్థాపకులు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 24న ఆలోనగర్‌లోని అనన్య ఎకో రిసార్ట్స్‌లో ఉదయం 10 గంటలకు రెడ్ల కార్తీక వనభోజనాలు ప్రారంభమవుతాయన్నారు. కార్తీక వనభోజనాలకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి ఉచిత ప్రవేశం ఉంటుందన్నారు. రెడ్డి కులస్తులు పెద్ద ఎత్తున హాజరై రెడ్ల కార్తీక వనభోజనాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి సభ్యులు ఎన్. పద్మారెడ్డి, కొట్టం మధుసూదన్‌రెడ్డి, గంగాదాసు కృష్ణారెడ్డి, బేతి శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌దయాకర్ రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రంక్‌లైన్ల నిర్మాణం కోసం
నిధులు మంజూరు

రాచకాల్వను మరోసారి సర్వే చేసి ప్రణాళికలు సిద్ధం చేయండి
ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 22 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో మలివిడతగా ట్రంక్‌లైన్ల నిర్మాణం కోసం రూ. 2 కోట్లు మంజూరయ్యాయని, పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మరోసారి రాచకాల్వను సర్వే చేయించి యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేయించాలని సూచించారు.
సాహెబ్‌నగర్‌కు చెందిన రైతులతో టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించిన నేపథ్యంలో ట్రంక్‌లైన్ పనుల కోసం మరోసారి ఇరిగేషన్ అధికారులతో సమావేశమయ్యామని తెలిపారు. రాచకాల్వ సర్వే పూర్తి చేసి వచ్చే వర్షాకాలం లోపు ట్రంక్‌లైన్ పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, ఇరిగేషన్ విభాగం అధికారులు శుక్లజ, సతీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ విభాగం అధికారులతో మాట్లాడుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వాణి రెడ్డి

బడంగ్‌పేట, నవంబర్ 22 : తుక్కుగూడ మున్సిపాలిటీలో శానిటేషన్‌పై కమిషనర్ వాణిరెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రధాన రహదార్లు, కాలనీలలో పారిశుద్ధ్యం లోపించ కుండా చూసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దగ్గర ఉండి చెత్తను తొలగింపజేశారు. డ్రైనేజీ పైపులైన్లు బాగు చేయాలన్నారు. మురుగు నీరు రోడ్ల మీదకు రాకుండా చూసుకోవాలన్నారు. పారిశుద్ధ్యం లోపిస్తే అంటు వ్యాధులు సంభవిస్తా యన్నారు. అదే విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి

హయత్‌నగర్, నవంబర్ 22 : ప్రతి ఒక్క రూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాచకొండ కమిషనరేట్ ట్రాఫిక్ ఎస్సై నర్సింహారావు, ఏఎస్సై పి.సోమ్ నాథ్ అన్నారు. శుక్రవారం సేఫ్ ఇండియాలో భాగంగా హయత్‌నగర్ బ్రాంచి (సాయినగర్) శ్రీచైతన్య స్కూల్‌లో వారు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేవిధంగా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లనే యాక్సిడెంట్లు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అంజనీదేవి, ఏజీఎం సతీశ్ , ఆర్ఐ వెంకట్‌రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ రఘువంశీ,డీన్ రఘుపతి, ఏవో ప్రమోద్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి
స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో
ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, డీసీపీ ప్రవీణ్‌కుమార్

జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, స్కూల్స్ యాజమాన్యం

హయత్‌నగర్, నవంబర్ 22 : నారాయణ స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, రాచకొండ డీసీపీ ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థలు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చదువుతోపాటు ఆటలు, పాటలు, వ్యాయామాలు, కోకరిక్యులర్ యాక్టివిటీస్‌కి కూడా ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులను చేయడం కోసం ఇలాంటి జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం జోన్ ఏజీఎం రవీంద్రబాబు, ఏజీఎంలు మనోహర్‌రెడ్డి, రమణారెడ్డి, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగ అధ్యక్షుడు శివరంజని, మహేశ్వరి, మీనా, అకాడమిక్ డీన్స్, కోఆర్డినేటర్స్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్, అధ్యక్షులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శివారు కాలనీల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీ అధ్యక్షుడు తేరటుపల్లి శ్రీశైలం తదితరులు

వనస్థలిపురం, నవంబర్ 22 : బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని శివారు కాలనీల అభివృద్ధికి కృషి చేస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని పాపిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నాయకులు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యేను కలిశారు.
తమ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేయించి పనులు చేపడతామన్నారు. ఇప్పటికైనా ట్రంక్‌లైన్ నిర్మాణానికి తీవ్రంగా కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే పాపిరెడ్డి కాలనీ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు తేరటుపల్లి శ్రీశైలం, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలు అందజేత

ఎల్టీఆర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో కుర్చీలను అందజేస్తున్న సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు

ఆర్కేపురం, నవంబర్ 22 : న్యూ నాగోల్ సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు శుక్రవారం ఎల్టీఆర్‌నగర్, సరూర్‌నగర్ మండలంలోని రెండు అంగన్‌వ్వాడీ కేంద్రాల్లో కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తమ వంతు సహాయంగా అంగన్‌వ్వాడీ కేంద్రాలు కుర్చీలను అందజేశా మన్నారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొమ్రరాజు జ్ఞాన కుమార్, మూర్తి, సంజీవరాణి, నరసింహారావు తదితరులు ఉన్నారు.

రేపు గణపతి అథర్వ శీర్ష సహస్రాభిషేకం

సైదాబాద్, నవంబర్ 22 : కార్తీక సమారాధనలో భాగంగా సనాతన ధర్మ పరిరక్షణ , లోక క్షేమం కోసం జంట నగరాలలోని మంథని గ్రామ వాసుల ఆత్మీయ సమ్మేళనంలో 57వ గణపతి అథర్వ శీర్ష సహస్ర అభిషేకం నిర్వహిస్తున్నట్లు నిర్వహిణ సమన్వయకర్త వినోద్ కుమార్ మహావాది ఒక ప్రకటనలో తెలిపారు. సైదాబాద్ ఎస్బీహెచ్ బ్యాంక్ కాలనీలోని పద్మావతి కల్యాణ మండపంలో మంథని బ్రాహ్మణులు వరాహాల రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గణపతి సహస్ర అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు లలితా సహస్ర నామ పారాయణంలో 500 మంది మహిళలు పాల్గొంటారన్నారు. మంథని, గుంజపడుగు పరిసర వైదిక బ్రాహ్మణ సోదర సోదరీ మణులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావాలన్నారు.

శాస్త్ర సాంకేతిక రంగాలపై దృష్టి సారించాలి

విద్యార్థులకు నాసా కిట్లు అందజేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

మహేశ్వరం, నవంబర్ 22 : విద్యార్థులు శాస్త్ర సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మహేశ్వరంలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్టు విజేతలకు నాసా కిట్లు, బ్యాడ్జిలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు గుర్తించాలన్నారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్య అందించాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా సాంకేతికతను పెంపొందించుకోవాలన్నారు. శ్రీచైతన్య ఏజీఎం సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సామూహిక అంశాలు టెక్నాలజీలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పిస్తే భవిష్యత్‌లో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధు, రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట్, అకాడమిక్ కోఆర్డినేటర్ జితేందర్, డీన్ శ్రీనివాసులు, నాసా ఇన్‌చార్జి వేణుగోపాల్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో రహదారి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, నవంబర్ 22 : పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను జీహెచ్ఎంసీ డీసీ దామోదర్‌రావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు.

ఎంఫార్మసీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 22: ఓయూ పరిధిలోని ఎంఫార్మసీ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) (ఆల్ స్పెషలైజేషన్స్) రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి, రెండు, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 25వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బడంగ్‌పేట, నవంబర్ 22 : మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలివేయడం జరుగుతుందని ఏఈ వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. లెనిన్ నగర్ శివసాయి నగర్ ఫీడర్ పరిధిలోని శ్రీనివాస కాలనీ, బీరప్ప కాలనీ, వినాయక నగర్, లక్ష్మీనగర్, ఎంఆర్ఆర్ కాలనీ, రోమా కాలనీ ఫేస్-1,2,3,4, వైష్ణవి కాలనీ, ఏజీఆర్ కాలనీ, ద్వారా హిల్స్, లక్ష్మీ దుర్గా కాలనీ, మెట్రో కాలనీ, ఎంసీఆర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలో ఉదయం 10 నుంచి 10:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వీటితో పాటు విరాట్ నగర్, లక్ష్మీఇన్‌క్లేవ్, మారుతీనగర్, గణేష్ ఇన్‌క్లేవ్, పాష్ కాలనీ, సాయి సామ్రాట్ కాలనీ, సాయి గణేష్ కాలనీ, ఎస్ఎల్‌నెస్ కాలనీ, బీజేపీ క్వాటర్స్ కాలనీలకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. మరమ్మతులు పూర్తికాగానే యధావిధిగా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

సైదాబాద్ పరిధిలో..

సైదాబాద్: ఆస్మాన్‌ఘడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ నూర్ ఖాన్ బజార్, 11కేవీ దిల్‌సుఖ్‌నగర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10: 30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ శాలివాహననగర్, 11కేవీ అబ్బాస్ వాటర్ ట్యాంక్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్కేపురం పరిధిలో..

ఆర్కేపురం: హనుమాన్‌నగర్, హరిపురి, సిరిస్, గణేష్‌నగర్, శివపార్వతి, సీతారామపురం, పెద్దఅంబర్‌పేట్ ఇండ్రస్టీయల్, రాక్‌టౌన్, గ్రీన్‌హిల్స్, రాక్‌హిల్స్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

రాతపూర్వకంగా..హామీ ఇచ్చినా..!

వరదనీటి ట్రంకులైన్‌లో సీవరేజ్ వాటర్‌ను కలిపేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆందోళన

సెంట్రల్‌బ్యాంకు కాలనీలో వరదనీటి ట్రంకులైన్ వద్ద సీవరేజ్ పైపులైన్ వద్ద ఆందోళన చేస్తున్న సెంట్రల్‌బ్యాంకు కాలనీవాసులు

మన్సూరాబాద్, నవంబర్ 22: వరదనీటి మళ్లింపు కోసం ఏర్పాటు చేసిన ట్రంకులైన్‌కు సీవరేజ్ వాటర్‌ను అనుసంధానం చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపిస్తూ శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి సెంట్రల్ బ్యాంకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆందోళనకు దిగారు. కాలనీవాసుల కథనం ప్రకారం.. కొన్ని నెలల క్రితం సెంట్రల్ బ్యాంకు కాలనీలోని శ్రీ ఉమానాగలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి చంద్రపురికాలనీ వరకు వరదనీటి ట్రంకులైన్‌ను ఏర్పాటు చేశారు. సదరు ట్రంకులైన్ ఏర్పాటు చేస్తున్న సమయంలో కాలనీవాసులకు అనుమానాలు తలెత్తడంతో.. ట్రంకులైన్‌ను వరదనీటి కోసమే తప్ప సీవరేజ్ వాటర్ తరలింపుకోసం కాదంటూ జీహెచ్ఎంసీ అధికారులు కాలనీవాసులకు రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా శుక్రవారం వరదనీటి కోసం ఏర్పాటు చేసిన ట్రంకులైన్‌కు ఎల్‌పీటీ మార్కెట్ వెనుక భాగంలో నిర్మించిన బహుళ అంతస్తుల సీవరేజ్ వాటర్ పైపులైన్‌ను అనుసంధానం చేసేందుకు కాంట్రాక్టర్ ప్రయత్నించాడు. విషయాన్ని తెలుసుకున్న సెంట్రల్ బ్యాంకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అక్కడి చేరుకుని పనులను అడ్డగించారు. వరదనీటి కోసం ఏర్పాటు చేసిన ట్రంకులైన్‌కు సీవరేజ్ వాటర్ పైపులైన్‌ను కలపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఓటరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలి

ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ పద్మావతి

కందుకూరు, నవంబర్ 22 : ఓటరు నమోదు ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ కలెక్టర్ పద్మావతి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం నియోజకవర్గం సందర్శనంలో భాగంగా కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో కందుకూరు, బాలాపూరు, సరూర్‌నగర్ మండలాల తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, 2025జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. అందుకోసం ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్డీఓ అనంతరెడ్డి, తహసీల్దారు ఇలిశం అలీ,డిప్యూటీ తహసీల్దారులు తాజుద్దిన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి హత్య కేసులో..
నిందితుల అరెస్ట్

సైదాబాద్, నవంబర్ 22: పాత కక్షలతో దారుణ హత్యకు గురైన యువకుడి కేసును సంతోష్‌నగర్ పోలీసులు ఛేదించారు. హత్య కేసులో ప్రమేయం ఉన్న ఇద్దరిని అరెస్ట్ చేయగా, మరో ఏడుగురు బాలుర ప్రమేయం ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ వివరాలు వెల్లడించారు. సంతోష్‌నగర్ ఎంబీ హట్స్‌కు చెందిన మహ్మద్ మోహిత్ ఖాన్(18) పండ్ల చిరు వ్యాపారి. బుధవారం రాత్రి ఒవైసీ కాలనీలోని బర్వాన్‌షా దర్గా ఉర్సు ఉత్సవాలకు తన సోదరుడు అనస్‌తో కలిసి హాజరయ్యాడు. ఉర్సు ఊరేగింపు పూర్తికాగానే ఇద్దరు కలిసి ఇంటికి వెళ్తుండగా మహ్మద్ సాజిద్, షేక్ ఫయాజ్‌తోపాటు ఏడుగురు బాలురులు కలిసి ఒవైసీ కమాన్ ఫజల్ కేఫ్ వద్దకు రాగానే మోహిత్‌ఖాన్‌ను అడ్డగించారు. మోహిత్‌ఖాన్‌పై కత్తితో ఛాతిపై, పలు చోట్ల దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యారు. రక్తపు మడుగులో పడి ఉన్న అతడిని స్థానికులు చికిత్స నిమిత్తం ఒవైసీ దవాఖానకు తరలించగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. హత్య జరిగిన వెంటనే సంఘటనా స్థలాన్ని సంతోష్‌నగర్ డివిజన్ ఏసీపీ గౌస్‌ఖాన్, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పరిశీలించి, మృతుడి తండ్రి సాబేర్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. శుక్రవారం హత్య కేసులో ప్రమేయం ఉన్న నిందితులందరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితుల నుంచి ఒక కత్తి, ద్విచక్ర వాహనం, 7 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

వ్యక్తిపై దాడి..
పాత నేరస్తుడి అరెస్ట్

మన్సూరాబాద్, నవంబర్ 22: హోటల్ భాగస్వామ్యం విషయంలో తలెత్తిన వివాదంపై చర్చించేందుకు వెళ్లిన అయ్యప్ప మాలధారణలో ఉన్న వ్యక్తిపై దాడికి పాల్పడిన పాత నేరస్తుడిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, కామినేని దవాఖాన ఎదురుగా ఉన్న బాలాజీ హోటల్ పార్టనర్‌షిప్ వ్యవహారంలో సురేశ్, శోభ అనే ఇరువురి మధ్య గత కొంత కాలంగా వివాదం కొనసాగుతుంది. అయ్యప్ప మాలధారణలో ఉన్న సురేశ్ శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి బాలాజీ హోటల్ వద్దకు వెళ్లాడు. హోటల్ పార్టనర్ షిప్ వివాదంపై చర్చించేందుకు వెళ్లిన సురేశ్‌పై అక్కడే ఉన్న పాత నేరస్తుడైన కుంభం శ్రీనివాస్‌రెడ్డి దాడికి పాల్పడ్డాడు. అడ్డుగా వచ్చిన హోటల్‌లో పని చేసే గిరిజన మహిళపై త్రిశూలంతో దాడి చేశాడు. హోటల్ సెటిల్మెంట్ విషయంలో అడ్డుగా వస్తున్నాడని సురేశ్‌పై శ్రీనివాస్‌రెడ్డి దాడికి పాల్పడినట్లు తెలిసింది. బాధితుడు సురేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడైన కుంభం శ్రీనివాస్‌రెడ్డిని అరెస్ట్ చేశారు.

పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

నాయబ్ తహసీల్దారు తాజుద్దీన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ధర్మ సమాజ్ వాది పార్టీ నాయకులు

కందుకూరు, నవంబర్ 22 : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ధర్మ సమాజ్ వాది పార్టీ రంగారెడ్డి కన్వీనర్ అమరేందర్ కోరారు. శుక్రవారం మండల నాయబ్ తహసీల్దారు తాజుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అర్హతలను బట్టి ఉపాధి, చేతినిండ పని కల్పించాలని కోరారు. కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని , ఉచిత వైద్యం అందించాలన్నారు. అదేవిధంగా ఎకరం భూమితో పాటు 200 గజాల స్థలం కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించి పేదలను ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆంజనేయులు, నాయకులు భాస్కర్, మహిపాల్‌లు పాల్గొన్నారు.

ఎల్ఎల్ఎం పరీక్ష
ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎల్ఎల్ఎం కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఎల్ఎం (సీబీసీఎస్), ఎల్ఎల్ఎం (నాన్ సీబీసీఎస్) పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

PUBLIC NOTICE

The members of general public are hereby informed that our client is intending to purchase Plot bearing No. 426, admeasuring 500 Sq.yards in Survey No. 80, The Indira Gandhi Co-operative Housing Society Limited, situated at Gaganpahad Village, Rajendernagar Mandal, GHMC Rajendernagar Circle, Ranga Reddy District Hyderabad from its owner and possessor Smt. Rekha Sankhala. If any member of general public has any right, title, claim or interest in respect of the said property, they are hereby called upon to furnish particulars of such claim along with copies of the documents etc., to the undersigned within a period of [7] days from the date of this publication failing which our clients shall proceed with the transaction and conclude the same and objections, if any, raised subsequently will not be entertained.

Sd/- M.NARSIMHA REDDY, Advocate
M/s Ganu and Co., Advocates
201-202, 3.5.874/A Vipanchi Estates, Hyderguda, Hyderabad-500 029,
Ph: 040-23234570 / 23232837.

ఎంబీఏ (టీఎం), ఎంబీఏ (ఈవినింగ్)
ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 22: ఓయూ పరిధిలోని ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (ఈవినింగ్) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్ష నిర్వహణ